పిల్లల కొరకు బైబిలు

బహుమతులు

# మొదటి పస్కాపండుగ



వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Janie Forest

దత్తత చేసుకున్న వారు: Lyn Doerksen

అనువాదము చేసినవారు: పూసల రాజు

సమర్పించు వారు: Bible for Children
www.M1914.org

©2012 Bible for Children, Inc.
అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

చాలా అల్లరిగా శబ్ధముతో ఉన్న కొండ వద్ద ఒక స్త్రీ దుఃఖముతో నిలబడి విచారమైన కళ్ళుతో ఆ భయంకరమైన పరిస్థితిని చూస్తూఉండెను. ఆమె కుమారుడు చనిపోతున్నాడు.



ఆ తల్లి మరియ మరియు
యేసుని మేకులుతో
సిలువ వేయబడ్డ
దగ్గర ఆమె
నిలబడి
యుండెను.





ఇది మొత్తం
ఎలాజరిగింది?
యేసు అంత
అందమైన
జీవితాన్ని అంత
భయంకరముగా
ఎలాముగిస్తున్నాడు.



దేవుడు ఆయన
కుమారుడుని మేకులతో
సిలువ వేయబడి
మరణమునకు
ఎలా
అనుమతించబడ్డాడు?
యేసు ఆయన ఏమైయున్నాడో
తెలిసి తప్పుచేసాడా? దేవుడు
విఫలమైయ్యాడా?



లేదు! దేవుడు
విఫలము కాలేదు. యేసు
ఏ తప్పునుచేయలేదు. యేసు
చెడ్డవారి చేత మరణమునకు
అప్పగించబడతాడని ఆయనకు
తెలుసు. ఆకరికి యేసు చిన్నగా
ఉన్నప్పుడే సిమెయెను అనబడే
వృద్ధుడు మరియకు దుఃఖము
ముందు ఉందని చెప్పెను.



యేసును చంపబడడానికి
కొన్ని రోజులకు ముందు
ఒక స్త్రీ వచ్చి ఆయన
పాదములు మీద పరిమళతైలము
పోసెను. “ఆమె ధనమును
వృధాచేసుకుంటుందని” శిష్యులు ఫర్యాదు చేసెను.



యేసు “ఆమె
మంచి పని చేసింది”
అని చెప్పెను. “ఆమె
నా దహనము కొరకు
చేసెనని చెప్పెను.” అవి
ఎంత విచిత్రమైన మాటలు..!

ఆ తరువాత యేసుక్రీస్తు పన్నెండుమంది
శిష్యులలో ఒకడైన యుదా, 30 వెండి
నాణెముల కోసం యేసుక్రీస్తును
మోసం చేయుటకు
ప్రదానయాజకుని
దగ్గర
అంగీకరించెను.





యూదుల పస్కాపండుగలో,
యేసు తన శిష్యులతో కలసి
చివరి భోజనము చేసెను. ఎవరైతే
ఆయనను ప్రేమిస్తున్నారో వారికి
దేవుని గురించి అద్భుతమైన
విషయాలు
మరియు ఆయన
వాగ్ధానములు
గురించి చెప్పెను.



ఆ తరువాత యేసు రొట్టెను
మరియు పాత్రను వారుకి పంచి
ఇచ్చెను. ఇది పాపక్షమాపణ పొందు
నిమిత్తము యేసు శరీరమునకు
రక్తమునకు సాదృశ్యముగా జ్ఞాపకము
చేసుకొనుటకు
ఇచ్చెను.

అప్పుడు యేసు తన స్నేహితులతో చెప్పెను నేను అప్పగింపబడుదును మరియు మీరు పారిపోవుదురు..

“నేను పారిపోను అని పేతురు చెప్పెను. కోడి కూయకముందు నీవు నన్ను మూడుసార్లు తిరస్కరించెదవు అని యేసు చెప్పెను.





పిమ్మట ఆ రాత్రి,
యేసు గెత్సెమను
తోటలోనికి ప్రార్ధన
చేయుటకు వెళ్ళెను.
ఆయనతో
ఉన్న శిష్యులు
గాడనిద్రలో
ఉండెను.



“ఓ నా తండ్రి,”
“యేసు ప్రార్ధించెను”
“నీ చిత్తమైతే ఈ పాత్రను
నానుండి తొలగించుము.
అయితే నాచిత్తముకాక
నీచిత్త ప్రకారము
జరిగించుము.”

హఠాత్తుగా ఒక సమూహము యూదా నేతృత్వంలో తోటలోనికి వచ్చెను. యేసు వారిని అడ్డుకోలేదు. కాని పేతురు ఒక మనిషి చెవ్విని నరికెను. నెమ్మదిగా యేసు అతని చెవ్విని ముట్టుకుని అతనిని స్వస్థపరిచెను. యేసుకు పట్టుబడుట దేవుని చిత్తములోని భాగమేనని తెలియును.



ఆ సమూహము యేసును ప్రధాన యాజకుని
ఇంటికి తీసుకుని వెళ్ళెను.



అక్కడ, యూదా మతనాయకులు యేసును చంపాలి అని చెప్పెను. దగ్గరలో, అక్కడ చలికాసుకుంటూఉన్న సైనికులతో పేతురు నిలబడి ఇది చూసెను.





అక్కడ ప్రజలు పేతురువైపు తేరిచూచి మూడుసార్లు పేతురును అడిగెను. “నీవు యేసుతో ఉన్నవాడవు కావా!” అందుకు పేతురు మూడుసార్లు యేసు చెప్పిన విదముగానిరాకరించెను. పేతురుఇంకా సపించికుని దుఃఖిచెను.

కోడి కొక్కొరో
కో అని కూసింది



అటు తరువాత కోడి కూసెను,
అది పేతురుకు దేవుని యొక్క
స్వరముగా అనిపిచెను. యేసు
మాటలను గుర్తుకు తెచ్చుకుని
పేతురు వేదనతోదుఃఖించెను.



యూదా కూడా పశ్చాత్తపము పడెను. యేసు క్రీస్తు ఏ పాపము తప్పు చేయలేదని అతనికి తెలుసు.


యూదా 30 వెడినాణెములు
తిరిగి ఇచ్చుటకు వెళ్ళగా
యాజకులు వాటిని
తీసుకొనకపోయిరి.


యూదా ఆ డబ్బును
క్రింద విసిరి వేసి
బయటకు వెళ్ళి ఆయనకు
ఆయన ఉరి పెట్టికునెను.



రోమా పరిపాలకుడైన పిలాతు యొద్దకు
యాజకులు యేసును తీసుకుని వచ్చిరి.
నేను ఈ మనిషినుయందు ఏదోషమును
కనుగొనలేదు అని
పిలాతు చెప్పెను.



“కాని జనసమూహాము
అతనిని సిలువ
వేయుడని సిలువ
వేయుడని కేకలు
వేసిరి.”

చివరిగా యేసును సిలువ వేసి చంపుటకు పిలాతు అప్పగించెను. సైనుకులు యేసును గుద్దిరి, ఆయన ముఖముపై ఊమ్మి మరియు ఆయనను కొరడాలతో కొట్టిరి.



ఆయన తలమీద క్రూరమైన పదునైన ముళ్ళకిరీటమును పెట్టి గట్టిగా ఒత్తిరి. అటుతరువాత ఆయనను వారు చెక్క సిలువపై మరణించుటకు మేకులు దిగగొట్టిరి.



ఆవిదముగా యేసు మరణించబోవుచున్నాడని ఆయనకు తెలియును. ఆయనయందు నమ్మకుముచు పాపులకు



పాపక్షమాపణ ఆయన మరణము ద్వారా కలుగునని ఆయనకు తెలియును.

యేసుతో కూడ ఇద్దరు దొంగలు సిలువ వేయబడిరి. ఒకడు యేసును నమ్మి పరదేశికి వెళ్ళెను. వేరొకడు నమ్మకపోయెను.





చాలా గంటలు శ్రమభరించిన తరువాత,
యేసు సమాప్తమాయెను అని
పలికి మరణించెను.
ఆయన పని
పరిపూర్ణమాయెను.

ఆయన స్నేహితులు
వేరే ఒకరి సమాదిలో
పాతిపెట్టిరి.

ఆ సమాది లోపలికి బయటకు
రాకుండా రోమా సైనుకు
సమాదిపై ముద్ర
వేసి సమాదికి
కావలియుండిరి.



ఇదే ఆ కథకు ముగింపు అయిన ఎడల
ఎంత విచారము. కాని దేవుడు
అద్భుతము చేసెను.
యేసు మృతునిగా
ఉండలేదు.



వారమునకు మొదటి దినము
తెల్లవారుజామున సమాదినుండి
రాయి దొర్లించి యుండుట
యేసు శిష్యులలో
కొందరు చూసి.



వారు లోపలికి చూసినప్పుడు.
యేసు అక్కడ ఎంతమాత్రము
లేకుండెను.



ఒక స్త్రీ సమాదియొద్దనే ఉండి ఏడ్చుచూ ఉండెను. యేసు ఆమెకు ప్రత్యక్షమాయెను. వేరే శిశ్యులతొ ఈ సంగతి చెప్పుటకు ఆమె సంతోషముతో పరిగెత్తెను.



యేసు సజీవుడాయెను.

యేసు మృతులలోనుండి

తిరిగి లేచెను.





యేసు శిష్యుల యొద్దకు వచ్చెను, మరియు ఆయన మేకులతో దిగగొట్టబడిన చేతులను వారికి చూపించెను. ఇది సత్యము. యేసు తిరిగి సజీవుడాయెను. ఆయనను ఎరుగనని చెప్పిన పేతురును క్షమించెను.



ఆయనను గూర్చి ప్రతీఒక్కరికి తెలియజేయవలెనని ఆయన శిష్యులతో చెప్పెను. ఆయన మొదటి క్రిస్టమస్ దినమున ఎక్కడ నుండి అయితే వచ్చెనో అక్కడకు అనగా పరలోకమునకు తిరిగి వెళ్ళెను.

మొదటి పస్కాపండుగ

దేవుని యొక్క వాక్యమునుండి ఒక కథ, బైబిలు గ్రధము,

దీనిలో కనబడుతుంది

మత్తయి 26-28; లూకా 22-24; యోహాను 13-21

“మీయొక్క పద ప్రవేసము కాంతిని ఇస్తుంది.”
కీర్తనలు 119:130

# ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమై దేవుని గూర్చి తెలియచేస్తుంది మరియు ఆయన ఎవరో నువ్వు తెలుసుకోవాలని కోరుకుంటున్నాడు.

దేవునికి తెలుసు మనము చెడుపనులు చేసియున్నాము అని, ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు, పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి తన ఏకైక కుమారుడైన యేసును సిలువపై నీ శిక్షను భరించుటకును మరియు మరణించుటకును పంపబడెను. పిమ్మట యేసు సజీవుడై పరలో కమను, గ్నృహమునకు వెళ్ళెను. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించుమని అడిగిన యెడల ఆయ నివసించును. న నిశ్చయముగా క్షమించును. ఆయన వచ్చి నీలో మరియు నీవు యుగ్నయుగ్నముల వరకు ఆయనతో జీవించెదవు.

నీవు ఇది సత్యమని నమ్మినట్లు అయితే దేవునికి ఈలాగ్గు చెప్పుము:
ప్రియమైన యేసు, మీరు దేవుడని నేను నమ్ముచున్నాను. మరియు
నా పాపముల కొరకు నీవు మనిషిగా పుట్టి మరణించి మరియు మరలా
సజీవుడైనావు. దయచేసినాజీవితములోనికి రమ్ము మరియు నాపాపములను
క్షమించుము, ఆ విదముగా నేను కొత్త జీవితమును పొదెదను, ఒక రోజున
నీతో యుగ్నయుగ్నముల వరకు ఉందును. నేను నీ బిడ్డగా జీవించుటకును
మరియు నీకు లోబడుటకును నాకు సహాయము చేయుము.
ుల వరకు ఉండుదును. నేను నీ బిడ్డగా జీవించుటకును మరియు
నీకు లోబడుటకును నాకు సహాయముచేయుము.

ప్రతీ దినము బైబిలు చదివి దేవునితొ మాట్లాడుము!
యెహాను 3:16